GSTIN-NO:36FKPSI308PIZX

epaper:tmedia.net.in

# టి-మీడియా

T MEDIA

సామాజికం... ప్రజల పక్షం

మెయిన్ : గురువారం- నవంబర్ 23-2023 పేజీలు : 3

## బీఆర్ఎస్ తోనే మైనార్టీల సంక్షేమం

**- హెూంమంత్రి మహమూద్ అలీ**



**టీ మీడియా, నవంబర్ 22, పెద్దపల్లి బ్యూరో :** ముస్లిం మైనార్టీల సంక్షేమం బీఆర్ఎస్ తోనే సాధ్యమని రాష్ట్ర హెూంశాఖ మంత్రి మహమూద్ అలీ తెలియజేశారు. బుధవారం పెద్దపెల్లి జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన మైనార్టీల ఆత్మీయ సమ్మేళనానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ.. కొట్లాడి సాధించుకున్న తెలంగాణలో ముఖ్యమంత్రి కేసీఆర్ ముస్లిం మైనార్టీల అభివృద్ధి కోసం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టారన్నారు. షాదీ ముబారక్ తో నిరుపేద ఆడపిల్లల వివాహానికి చేయూతనందిస్తున్నారన్నారు. మైనార్టీ పాఠశాలలు, కళాశాలలు ఏర్పాటు చేసి నాణ్యమైన విద్యను అందిస్తున్నారన్నారు. గతంలో కాంగ్రెస్ పార్టీ 50ఏళ్లు పరిపాలించినా ముస్లింలను ఓటు బ్యాంకుగానే చూసారని, వారి సంక్షేమం కోసం కృషి చేయలేదన్నారు. బీఆర్ఎస్ అధికారంలోకి వచ్చిన నాటి నుండి మైనార్టీల సంక్షేమం కోసం పెద్ద ఎత్తున నిధులు ఖర్చు చేస్తున్నారన్నారు. పెద్దపల్లిలో దాసరి మనోహర్ రెడ్డి నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేశారని, ముస్లిం మైనారిటీలతో ఆయనకు సత్సంబంధాలు ఉన్నాయన్నారు. మైనార్టీల సంక్షేమం కోసం కృషి చేస్తున్న దాసరి మనోహర్ రెడ్డిని మరోసారి భారీ మెజార్టీతో గెలిపించి అసెంబ్లీకి పంపాలని కోరారు.

# ఎర్ర కలర్‌లోకి తెలంగాణా ఎన్నికల పోరు..

## దాడులు, ప్రతిదాడులతో రాష్ట్రవ్యాప్తంగా టెన్షన్!

**టీ మీడియా, నవంబర్ 22,హైదరాబాద్:**మాటల తూటాలు దాటి.. భౌతిక దాడులకు చేరింది తెలంగాణ దంగల్. మెదక్ ఎంపీపై కొత్త ప్రభాకర్‌రెడ్డి, అచ్చంపేట ఎమ్మెల్యే గువ్వల బాలరాజు చుట్టూ నడిచిన కత్తిపోట్ల ఎపిసోడ్.. మిగతా ప్రాంతాలక్కూడా పాకింది. మంథని, సూర్యాపేట, బోధన్, భువనగిరి.. ఇలా అనేక చోట్ల రోడ్ల మీద బాహాబాహీకి దిగి, కత్తులు, కటార్లకు పని చెబుతున్నారు నేతలు. అటు.. నయానో, భయానో లొంగదీసుకునేందుకు కొన్నిచోట్ల కిడ్నాప్‌లు, ప్రలోభాల పర్వం కూడా పీక్స్‌లో నడుస్తోంది.జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో భౌతిక దాడుల సీజన్ కొనసాగుతోంది. మహా ముత్తారం మండలం కిష్టాపూర్ వద్ద కాంగ్రెస్, బీఆర్ఎస్ నాయకులు పరస్పర దాడులకు దిగారు. మాజీ నక్సలైట్, కాంగ్రెస్ నేత సిరికొండ బక్కన్న, జడ్పీటీసీ మాజీ సభ్యుడు రాజిరెడ్డి తీవ్రంగా గాయపడ్డారు. బక్కన్న కాంగ్రెస్ అభ్యర్థి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు అనుచరుడు. దాడికి పాల్పడింది పుట్టా మధు అనుచరులే అంటూ ఆరోపించారు కాంగ్రెస్ నేతలు. అయితే, మాజీ నక్సలైట్లను కాంగ్రెస్‌లో చేర్చుకుంటూ తమ నాయకులపై దాడులకు ఉసి గొల్పుతున్నారని ఆరోపించారు పుట్టా మధు.ఇదే విషయంలో మంథనిలో కార్యకర్తలతో కలిసి ర్యాలీగా రిటర్నింగ్ అధికారి కార్యాలయానికి వెళ్లి ఫిర్యాదు చేశారు ఎమ్మెల్యే శ్రీధర్‌బాబు. గుండా రాజకీయం మొదలు పెట్టారంటూ ఇరు వర్గాలు ఆరోపించుకోవడంతో ఎవరు ఎవరిపై దాడి చేశారన్నది అయోమయంగా మారింది.ఇక, సూర్యాపేట జిల్లా హుజూర్ నగర్ నియోజకవర్గంలో కిడ్నాప్ రాజకీయాలు నడుస్తున్నాయి. తమ ఎన్నికల ప్రతినిధులను బలవంతంగా కిడ్నాప్ చేశారంటూ ఎమ్మెల్యే సైదిరెడ్డిపై కంప్లయింట్ చేశారు కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థిచ, ఎంపీ ఉత్తమ్ కుమార్ రెడ్డి. చాణక్య సంస్థతో తాము ఎన్నికల నిర్వహణకు సంబంధించి అవగాహన చేసుకున్నమని, వారిని సైదిరెడ్డి బలవంతంగా కారులో ఎక్కించుకుని తనకు అనుకూలంగా పనిచేయాలని బెదిరించారని ఆరోపించారు ఉత్తమ్. కార్యకర్తలతో కలిసి పోలీస్ స్టేషన్ ఎదుట బైటాయించారు. కానీ.. ఓడిపోతానని భయం పట్టుకుంది గనుకే ఉత్తమ్ దిగజారుడు రాజకీయాలకు పాల్పడుతున్నారని ఆరోపించారు ఎమ్మెల్యే సైదిరెడ్డి.అటు నిజామాబాద్ జిల్లా ఎడపల్లి మండలంలో ఎమ్మెల్యే షకీల్‌కు నిరసన సెగ తగిలింది. ఆయన ఎన్నికల ప్రచారాన్ని అడ్డుకుని బీఆర్ఎస్ కార్యకర్తలతో ఘర్షణకు దిగారు జైతాపూర్ గ్రామస్థులు. అభివృద్ధిపై స్థానికులు నిలదీయడంతో వివాదం చెలరేగినట్టు తెలుస్తోంది. కాంగ్రెస్ ప్రోద్బలంతోనే తమపై దాడికి పాల్పడ్డారని ధ్వజమెత్తారు ఎమ్మెల్యే షకీల్ అనుచరులు. మరోవైపు బోధన్ నియోజకవర్గంలో లాఠీచార్జ్ ఘటనపై సీరియస్ అయ్యారు పీసీసీ చీఫ్ రేవంత్‌రెడ్డి.ఇలా చిత్రవిచిత్రాలతో అన్ని రకాల ఫ్లేవర్లతో రంజుగా మారుతోంది తెలంగాణ ఎన్నికల పోరు.

### శంకరగిరి మాన్యాలకు పోయినా...

# ఓటమి ఖాయం

- **టీపీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి**



**టీ మీడియా, నవంబర్ 22,గజ్వేల్ :** తెలంగాణలో ఎన్నికల హీట్ పీక్స్ కి చేరింది. అధికార, ప్రతిపక్షాల మధ్య మాటల యుద్ధం ముదిరింది. నేతలు ఒకరిపై మరొకరు నేరుగా తీవ్ర విమర్శలు చేసుకుంటున్నారు. సై అంటే సై అంటూ కయ్యానికి కాలుదువ్వుతున్నారు. టీపీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి సీఎం కేసీఆర్ పై నిప్పులు చెరిగారు. కామారెడ్డికే కాదు శంకరగిరి మాన్యాలకు పోయినా కేసీఆర్‌ను ప్రజలు ఓడించడం ఖాయం అని రేవంత్ రెడ్డి అన్నారు. సిద్దిపేట జిల్లా గజ్వేల్ పట్టణంలో కాంగ్రెస్ విజయ భేరి సభలో రేవంత్ రెడ్డి మాట్లాడారు. కేసీఆర్ చరిత్రను ప్రజలు గమనించాలని అన్నారు. కేసీఆర్ ను ఓడించాలని గజ్వేల్ ప్రజలు ఆలోచిస్తుంటే కేసీఆర్ కామారెడ్డి వెళ్లారని రేవంత్ రెడ్డి చెప్పారు.కామారెడ్డిలో అసలోడు ఉన్నాడు. గజ్వేల్ నుండి కామారెడ్డికే కాదు కన్యాకుమారి కానీ శంకరమాన్యాలకు పోయినా ప్రజలు కేసీఆర్ ను ఓడించడం ఖాయం. కేసీఆర్ వచ్చినప్పుడు ఎలా ఉండే. ఇప్పుడు ఎర్రవల్లిలో ఎలా ఉండు? కాలువలు ఆయన ఫామ్ హౌస్ చుట్టూ ఉన్నాయి. ప్రజల భూములు తీసుకొని అతని బంధువు కావేరి భాస్కర్ భూములు కాపాడుకుండు. కేసీఆర్ పండించిన వడ్లను కావేరి వాళ్ళు 4వేల 250కి కొంటున్నారు. గజ్వేల్ రైతుల వడ్లకు ఒక ధర కేసీఆర్ వడ్లకు ఒక ధర.

కేసీఆర్ నువ్వు ఓడితే ఫామ్ హౌస్ లో పండటం కాదు, నువ్వు దోచుకున్న లక్ష కోట్లు గుంజడం ఖాయం. కేసీఆర్ తింటే బకాసురుడు, పంటే కుంబకర్ణుడు. హైదరాబాద్ చుట్టూ 10వేల ఎకరాలు కబ్జా చేసిన బకాసురుడు కేసీఆర్. అమ్మలాంటి ఇందిరమ్మ రాజ్యాన్ని తెచ్చుకోవాలి. నేను ఇక్కడ వస్తున్నానని తెలిసి కేసీఆర్ కొడంగల్ పోయిండు.నా నోరు కంపు ఉందని కేసీఆర్ అంటుండు. ఇద్దరం కలిసి దవాఖాన వెళ్దాం. ఎవరిది కంపో తెలుస్తది. నేను సుక్క ముట్టను, కేసీఆర్ సుక్క లేనిది ఉండడు. నేనెక్కడ నువ్వెక్కడ? గృహలక్ష్మి పథకం కింద వ్యవసాయానికి, నిరు పేదలకు ఉచిత కరెంట్ ఇస్తాం. ఈనెల కేసీఆర్ ఉంటే 2వేలే. వచ్చే నెల కేసీఆర్ ను బొంద పెడితే 4వేల పెన్షన్ ఇస్తాం" అని రేవంత్ రెడ్డి అన్నారు.

### భూకబ్జాదారు రేవంత్ రెడ్డి ఎప్పటికీ...

# సీఎం కాలేడు

- **సీఎం కేసీఆర్**




**టీ మీడియా, నవంబర్ 22,మహబూబ్‌నగర్ :** రేవంత్ భూకబ్జాలు చేస్తాడని.. అటువంటి వ్యక్తి సీఎం కావాలని కలలు కంటున్నాడని కానీ రేవంత్ సీఎం కాలేడు అని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వస్తే ధరణిని తీసేస్తారని చెప్పారని..ధరణిని తీసివేసి 'భూమాత' అని పేరు పెడతారట..అది భూమాతనా..? భూ మేతనా..? అంటూ ప్రశ్నించారు.కొడంగల్ బీఆర్ఎస్ ప్రజాశీర్వాద సభలో పాల్గొన్న సీఎం కేసీఆర్.. పీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డిపై సంచలన వ్యాఖ్యలు చేశారు. రాష్ట్రాన్ని అస్థిరపరటానికి.. బీఆర్ఎస్ ఎమ్మెల్యేలను కొనటానికి డబ్బుల మూటలు ఇచ్చి అడ్డంగా దొరికిపోయి జైలుకు వెళ్లిన దొంగ రేవంత్ రెడ్డి అంటూ మండిపడ్డారు. రేవంత్ రెడ్డి జైల్లో చిప్పకూడు తిన్నా సిగ్గు రాలేదని మండిపడ్డారు. రేవంత్ భూకబ్జాలు చేస్తాడని.. అటువంటి వ్యక్తి సీఎం కావాలని కలలు కంటున్నాడని కానీ రేవంత్ సీఎం కాలేడని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వస్తే ధరణిని తీసేస్తారని చెప్పారు.. ధరణిని తీసివేసి 'భూమాత' అని పేరు పెడతారట.. అది భూమాతనా..? భూ మేతనా..? అంటూ ఎద్దేవా చేస్తూ ప్రశ్నించారు.కాంగ్రెస్ లో 15 మంది సీఎం అభ్యర్థులున్నారని.. సీఎం అవుతానని రేవంత్ రెడ్డి కలలు కంటున్నాడని కానీ అయ్యేది లేదీ పెట్టేది లేదు వీళ్లు రాష్ట్రానికి చేసేది ఏమీ లేదు అంటూ ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ పార్టీకి 20 సీట్లు కూడా రావని, అటువంటి కాంగ్రెస్ గెలిచేది లేదన్నారు. గెలిచేది లేకపోయినా.. కాంగ్రెస్ లో నేను సీఎం అంటే కాదు నేనే సీఎం అంటూ కొట్లాడుకుంటున్నారు అంటూ సెటైర్లు వేశారు.రేవంత్ రెడ్డికి వ్యవసాయం గురించి తెలవదని అందుకే మూడు గంటలు చాలు అంటున్నాడని.. అటువంటి వ్యక్తిని గెలిపిస్తే మీరు మరోసారి మోసపోతారన్నారు. ఓటు అనే ఆయుధాన్ని ఆలోంచి వినియోగించుకోవాలన్నారు. ధరణిని తీసేస్తే రైతు బంధు ఎలా వస్తుంది? బీమా ఎలా వస్తుంది? కాబట్టి ఆలోచించాలన్నారు. తెలంగాణను ఆంధ్రాలో కలిపింది కాంగ్రెస్ అని, అటువంటి కాంగ్రెస్ కు ప్రజలు బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. కొడంగల్ లో పనిచేసే బీఆర్ఎస్ అభ్యర్థి నరేందర్ రెడ్డి కావాలా.. ఫాల్త్ మాటలు చెప్పే రేవంత్ రెడ్డి కావాలా..? ప్రజలు ఆలోచించాలని సూచించారు. ఎవరుంటే కొండగల్ గౌరవం పెరుగుతుందో తేల్చుకోవాలన్నారు.

# ఆడా ఉంటా.. ఈడా ఉంటా..

- **దళిత సీఎంని చూడలేకపోయాం,**
- **బీసీనైనా సీఎంగా చూడాలి**
- **జనసేనాని పవన్ కళ్యాణ్**



**టీ మీడియా, నవంబర్ 22, వరంగల్:** బీజేపీ విజయ సంకల్ప సభలో జనసేనాని పవన్ కళ్యాణ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా పవన్ మాట్లాడుతూ.. తెలంగాణ పోరాట స్ఫూర్తితోనే ఏపీలో జనసేన పార్టీ నడుస్తుందని అన్నారు. ఏపీలో రౌడీలు, గూండాల పాలన నడుస్తోందని.. అటువంటి పరిస్థితుల్లో తట్టుకుని నిలబడుతున్నానంటే అది తెలంగాణ పోరాట స్ఫూర్తే కారణమని అన్నారు. బలిదానాలపై ఏర్పడ్డ తెలంగాణలో ఇంత అవినీతి ఉంటుందని తాను ఊహించ లేదన్నారు.తనకు ఆంధ్రా జన్మనిస్తే తెలంగాణ పునర్జన్మ ఇచ్చిందన్నారు. తాను పార్టీ పెట్టిన ఇన్నేళ్లలో ఎప్పుడు తెలంగాణ గురించి మాట్లాడలేదన్నారు. కానీ తనను ప్రజలు కోరుకున్నప్పుడు వస్తానని చెప్పానని అలా ఇప్పుడు వచ్చానని అన్నారు. ఏపీలో రౌడీలు, గుండాలను గుండె ధైర్యంతో ఎదుర్కొంటున్నాను అంటే అది తెలంగాణ పోరాట గడ్డ ఇచ్చిన స్ఫూర్తేనన్నారు. ప్రధాని మోదీ అంటే తనకు ఎంతో గౌరవమని అన్నారు. దశాబ్దం తర్వాత మాట ఇస్తున్నా.. వచ్చే ఏడాది నుంచి ఆంధ్రాలో లాగే తెలంగాణలోనూ తిరుగుతానని తెలిపారు. బీసీ ముఖ్యమంత్రి కావాలని కోరుకునే వారిలో తానొక్కడినని అన్నారు.తెలంగాణలో జనసేన ఉంటుందని.. తెలంగాణలో బీజేపీతో కలిసి పనిచేస్తానని స్పష్టం చేశారు. తెలంగాణ పోరాట స్ఫూర్తితోనే జనసేన స్థాపించామని పునరుద్ఘాటించారు.బీజేపీ అభ్యర్థులు రావుపద్మ, ప్రదీప్ రావును గెలిపించాలని పవన్ కోరారు. సమస్యలొస్తే తాను అండగా ఉంటానని.. తెలంగాణలో దళిత ముఖ్యమంత్రిని చూడలేకపోయామన్నారు. బీసీ ముఖ్యమంత్రినైనా చూడాలి అందుకే బీజేపీతో కలిశానని అన్నారు. జనసేన, బీజేపీ అభ్యర్థులను గెలిపించాలని పవన్ కళ్యాణ్ కోరారు. కాగా, తెలంగాణలో బీజేపీ, జనసేన కలిసి పోటీ చేస్తున్న విషయం తెలిసిందే.

## అభివృద్ధి, సంక్షేమం తెలంగాణ ప్రభుత్వ లక్ష్యం

**- మంత్రి తలసాని**



**టీ మీడియా, నవంబర్ 22, హైదరాబాద్ :** అభివృద్ధి, సంక్షేమం తెలంగాణ ప్రభుత్వ లక్ష్యమని సనత్‌నగర్ బీఆర్ఎస్ అభ్యర్థి, మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. అమీర్‌పేటలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కేసీఆర్ నాయకత్వంలో అభివృద్ధి ప్రణాళికతో ముందుకెళ్తున్నామని చెప్పారు. కాంగ్రెస్, బీజేపీ పార్టీలకు ఎలాంటి ప్రణాళిక లేదన్నారు. ఢిల్లీ నుంచి, కర్ణాటక నుంచి వచ్చే పొలిటికల్ టూరిస్ట్ లతో కలిగే ప్రయోజనం శూన్యమని స్పష్టం చేశారు. సమర్ధవంతమైన పాలనను అందిస్తున్న బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని బలపర్చాలని పేర్కొన్నారు. సాధ్యం కాని హామీలతో కాంగ్రెస్ పార్టీ ఓట్లను అడుగుతున్నది. వారి మాటలు నమ్మి మోసపోవద్దన్నారు.




## కాల్పుల విరమణకు అంగీకరించిన ఇజ్రాయిల్

**టీ మీడియా, నవంబర్ 22, జెరుసలాం:** హమాస్ ఉగ్రవాదులతో కాల్పుల విరమణకు ఇజ్రాయిల్ అంగీకరించింది. నాలుగు రోజుల పాటు కాల్పుల విరమణ పాటించనున్నారు. అయితే అక్టోబర్ 7వ తేదీన తమ చెరలోకి తీసుకున్న బందీలను.. కాల్పుల విరమణ నేపథ్యంలో విడిచిపెట్టేందుకు హమాస్ సిద్ధమైనట్లు తెలుస్తోంది. సుమారు 50 మంది బందీలను విడుదల చేసేందుకు హమాస్ కూడా అంగీకరించినట్లు స్పష్టమవుతోంది. ప్రధాని బెంజిమన్ నెతన్యా నేతృత్వంలోని క్యాబినెట్ దీనిపై కీలక నిర్ణయం తీసుకున్నది. ఒప్పందం ప్రకారం కనీసం 50 మంది ఇజ్రాయిలీ, విదేశీ బందీలను రిలీజ్ చేయనున్నట్లు ప్రభుత్వ ప్రతినిధి తెలిపారు. ఒకవేళ అదనంగా 10 మందిని విడుదల చేస్తే, అప్పుడు కాల్పుల విరమణను మరో రోజుప పొడుగించనున్నట్లు ఇజ్రాయిల్ చెప్పింది. ఇజ్రాయిల్ ఇచ్చిన ఆఫర్‌ను హమాస్ స్వాగతించింది. దీని వల్ల ఇజ్రాయిల్ జైళ్లలో ఉన్న సుమారు 150 మంది పాలస్తీనియన్లను కూడా విడిచిపెడుతారని భావిస్తున్నట్లు హమాస్ ఒక ప్రకటనలో తెలిపింది. హమాస్, ఇజ్రాయిల్ మధ్య యుద్ధం మొదలై ఏడు వారాలు దాటింది. ఆ యుద్ధం వల్ల స్థానిక జనం తీవ్ర నిస్తేజంలో ఉన్నారు. అయితే కాల్పుల విమరణ సమయంలో స్థానిక ప్రజలు కొంత సేద తీరే అవకాశాలు ఉన్నాయి. గ్రౌండ్ ఆపరేషన్‌తో పాటు వైమానిక దళ దాడులను కూడా కాల్పుల విరమణ సమయంలో నిలిపివేయనున్నారు.3



### ఒక్కొక్క ఉత్పత్తిపై...

# కోటి ఫైన్ వేస్తాం..

## పతంజలి కంపెనీకి సుప్రీం వార్నింగ్

**టీ మీడియా, నవంబర్ 22, న్యూఢిల్లీ:** యోగా గురువు బాబా రాందేవ్‌కు చెందిన పతంజలి కంపెనీకి సుప్రీంకోర్టు వార్నింగ్ ఇచ్చింది. హెర్బల్ ఉత్పత్తులపై తప్పుడు ప్రకటనలు చేయవద్దు అని కోర్టు తెలిపింది. తప్పుదోవ పట్టించే రీతిలో ఉత్పత్తులపై చేసే ప్రకటనలను తక్షణమే నిలిపివేయాలని పతంజలి కంపెనీని ఆదేశించింది. ఉత్పత్తులపై ఎటువంటి సమాచారం ఉన్నా చర్యలు తీసుకుంటామని కోర్టు హెచ్చరించింది. జస్టిస్ హసనుద్దీన్ అమానుల్లా, ప్రశాంత్ కుమార్ మిశ్రాలతో కూడిన ధర్మాసనం ఈ ఆదేశాలు ఇచ్చింది. ఇండియన్ మెడికల్ అసోసియేషన్ వేసిన పిటీషన్‌పై కోర్టులో వాదనలు జరిగాయి. తమ ఉత్పత్తులతో వ్యాధులు నయం అవుతాయని పతంజలి కంపెనీ కొన్ని ఉత్పత్తులపై ప్రింట్ చేస్తోంది. ఆ విధానాన్ని కోర్టు తప్పుపట్టింది. వ్యాక్సినేషన్, ఆధునిక మెడిసన్ గురించి రాందేవ్ కంపెనీ చేస్తున్న ప్రచారాన్ని వ్యతిరేకిస్తూ ఐఎంఏ కోర్టును ఆశ్రయించింది. ఆ కేసులో ఆగస్టు 23వ తేదీన కేంద్ర ఆరోగ్యశాఖ, ఆయుష్ శాఖలకు కోర్టు ఆదేశాలు జారీ చేసింది. ఉత్పత్తులపై వ్యాధులు నయం అవుతాయని రాస్తే, అప్పుడు ఆ ఒక్కొక్క ఉత్పత్తిపై కోటి ఫైన్ వేయనున్నట్లు కోర్టు వార్నింగ్ ఇచ్చింది.




## కాంగ్రెస్, బీజేపీలను గెలిపిస్తే రాష్ట్రం కుక్కల చింపిన విస్తరే

### - మంత్రి శ్రీనివాస్ గౌడ్

**టీ మీడియా, నవంబర్ 22, మహబూబ్‌నగర్ :** కేసీఆర్ సచ్చుడో.. తెలంగాణ వచ్చుడో అని చావు నోట్లో తలపెట్టి తెలంగాణను సాధించిన గొప్ప వ్యక్తి సీఎం కేసీఆర్ అని మహబూబ్‌నగర్ బీఆర్ఎస్ అభ్యర్థి, మంత్రి శ్రీనివాస్ గౌడ్ అన్నారు. బుధవారం మహబూబ్‌నగర్‌లో నిర్వహించిన బీఆర్ఎస్ ప్రజా ఆశీర్వాదసభలో సీఎం కేసీఆర్‌తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ..తెలంగాణను సీఎం కేసీఆర్ ఎంతో అభివృద్ధతి చేశారన్నారు. గతంలో పాలమూరు పరిస్థితి ఎలా ఉండోదో మనకు తెలుసు. వలసలు, ఉరితాళ్లు, నీళ్ల అరిగోస పడేవాళ్లమన్నారు. కేసీఆర్ పోరాడి తెలంగాణను సాధించాక పాలమూరు తలరాత మార్చాడన్నారు. నీళ్లులేక నోళ్లు తెరిచిన చెరువులు, కుంటలు, నేడు పంట పొలాలతో విలసిల్లుతున్నాయన్నారు. నేడు ఇక్కడ అనేక విద్యా సంస్థలు ఏర్పాటు చేసుకున్నం. పరిశ్రమలు ఏర్పాటు చేసి యువతకు ఉపాధి కల్పించేందుకు పని చేస్తున్నాం. అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ ఫలాలు అందేలా పని చేస్తున్నాం. కొంతమంది కుల,మత రాజకీయాలతో గెలువాలని చూస్తున్నారు. అలాంటి వారికి బుద్ధి చెప్పాలన్నారు. కాంగ్రెస్ రౌడీ రాజకీయం చేస్తున్నదని మండిపడ్డారు. కాంగ్రెస్, బీజేపీలను గెలిపిస్తే రాష్ట్రం కుక్కల చింపిన విస్తరి అవుతుందని పేర్కొన్నారు. అభివృద్ధి మరింత కొనసాగాలంటే కేసీఆర్‌ను గెలిపించాలన్నారు.

## అక్బరుద్దీన్ ఓవైసీపై కేసు నమోదు

**టీ మీడియా, నవంబర్ 22, హైదరాబాద్:** ఎంఐఎం నేత అక్బరుద్దీన్ ఓవైసీపై బుధవారం సంతోష్ నగర్‌లోని పోలీసు స్టేషన్‌లో కేసు బుక్కైంది.




ఐపీసీలోని 353(విధుల్ని అడ్డుకోవడం)తో పాటు ఇతర కొన్ని సెక్షన్ల కింద కేసును నమోదు చేసినట్లు డీసీపీ రోహిత్ రాజు పేర్కొన్నారు. మంగళవారం రాత్రి ప్రచారం నిర్వహిస్తున్న అక్బరుద్దీన్‌కు పోలీసులు వార్నింగ్ ఇచ్చిన విషయం తెలిసిందే. లలితాబాగ్‌లో ప్రచారం నిర్వహిస్తున్న సమయంలో.. ప్రచారం ముగించాలని స్థానికంగా విధులు నిర్వస్తున్న పోలీసు ఆఫీసర్ కోరారు. ఆ సమయంలో పోలీసు ఆఫీసర్‌పై అక్బరుద్దీన్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ ఘటన పట్ల అసదుద్దీన్ ఓవైసీ ఇవాళ స్పందించారు. ఒకవేళ సమయం రాత్రి 10.01 నిమిషం దాటితే అప్పుడు ఆ సభను అడ్డుకునే హక్కు ఉంటుందన్నారు. ఇంకా అయిదు నిమిషాలు ఉన్నా ఎందుకు పోడియం వద్దకు వచ్చారని అడిగారు.

## యువతకు నైపుణ్య శిక్షణ ఇప్పిస్తాం

### - రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి

**టీ మీడియా, నవంబర్ 22, వనపర్తి బ్యూరో :** జీవితంలో నిలదొక్కుకుని తల్లిదండ్రులకు బాసటగా నిలవాలి అన్నదే నా ఆలోచన.న్యాక్, యూత్ సిల్క్ సెంటర్ ఆధ్వర్యంలో యువత కు వారి అభిరుచులను బట్టి విభిన్న రంగాల్లో శిక్షణ ఇప్పిస్తాం. ఒకసారి అవకాశం దొరికే వరకు ఇబ్బంది .. ఒకసారి దొరికితే దూసుకుని



పోవడంతో పాటు ఇతరులకు కూడా అవకాశం కల్పించే స్థాయికి ఎదుగుతారు. రాబోయే కాలంలో వివిధ రంగాల్లో యువత రానించేలా కృషిచేస్తాం.రాష్టంలో 9 లక్షల పై చిలుకు ఉద్యోగులు ఉన్నారు. తెలంగాణ ప్రభుత్వం ఏర్పాటు తరువాత 1లక్ష 64 వేల ఉద్యోగాలు ఇవ్వడం జరిగింది . మరో 90 వేల ఉద్యోగ నోటిఫికేషన్లు వివిధ దశల్లో ఉన్నాయి.
అఖిల్ గౌడ్, పవన్, శివ ల ఆధ్వర్యంలో 300మంది కాంగ్రెస్ నాయకులు, యువకులు, అనంతరం ఖిల్లా ఘనపురం సల్కలాపూర్ గ్రామానికి చెందిన మాజీ ఉప సర్పంచ్ సత్యనారాయణ రెడ్డి మాజీ సర్పంచ్ బుచ్చి రెడ్డి ఆధ్వర్యంలో 16 మంది కాంగ్రెస్ నాయకులు వేరువేరుగా పార్టీలో చేరికలు రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి సమక్షంలో పార్టీలో చేరికలు
ఈ కార్యక్రమం లో నియోజకవర్గ ఎన్నికల సమన్వయ కర్త వంగూరు ప్రమోద్ రెడ్డి , జెడ్పి చైర్మన్ లోకనాథ్ రెడ్డి, జిల్లా అధ్యక్షులు గట్టు యాదవ్, రాష్ట్ర సహకార యూనియన్ సభ్యులు తిరుమల మహేష్, జిల్లా అధికార ప్రతినిధి వాకిటి శ్రీధర్, మీడియా సెల్ కన్వీనర్ నందిమల్ల అశోక్, నాయకులు ప్రేమ్ నాథ్ రెడ్డి, వినోద్, శివ, తదితరులు పాల్గొన్నారు.



## రోడ్ రోలర్ గుర్తుపై ఓటు వేసి వేయించి గెలిపించాలి

### - స్వతంత్ర అభ్యర్థి గంగవరం రామకృష్ణారెడ్డి

**టీ మీడియా, నవంబర్ 22, వనపర్తి బ్యూరో :** పెబ్బేరు పట్టణంలో వనపర్తి ఎమ్మెల్యే స్వతంత్ర అభ్యర్థి గంగవరం రామకృష్ణారెడ్డి ఇంటింటా ప్రచార నిర్వహించి బ్యాలెట్ పేపర్ లోని ఎనిమిదో నెంబర్ రోడ్ రోలర్ గుర్తుపై ఓటు వేసి వేయించి గెలిపించాలని కోరుతూ ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఆయన వెంట మిత్యా నాయక్, శ్రీరామ్, నందకుమార్ గోపాల్ రెడ్డిలు రవికుమార్ తదితరులు ఉన్నారు.

## ప్రతి ఒక్కరు ఓటు వేసే విధంగా ప్రోత్సహించాలి

**టీ మీడియా, నవంబర్ 22, వనపర్తి బ్యూరో :** ఈవీఎంలో జాగ్రత్తగా ఓటు వేయాలని రిటర్నింగ్ అధికారులు చేసే పనిని కూడా వివరించారు. ఎక్కడైనా ఇబ్బందులు ప్రలోభాలకు గురి చేస్తున్నట్లు తెలిస్తే సి విజన్1950 గ్రీవెన్స్ సెల్ ద్వారా ఫిర్యాదు చేయాలని సూచించారు. ఓటు హక్కును ఒక విధంగా భావించాలని ప్రతి ఒక్కరు ఓటు వేసే విధంగా ప్రోత్సహించాలని చెప్పడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో




కళాశాల అధ్యాపకులు ప్రసంగిస్తూ ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అనేది చాలా బలమైనదని మంచి నాయకుని ఎన్నుకొని అవకాశం మనకు కనిపించిందని దానిని అందరు సద్వినియోగం చేసుకోవాలని చెప్పడం జరిగింది. కళాశాల ప్రిన్సిపాల్ ప్రసంగిస్తూ యువత గొప్ప లక్ష్యాలను ఏర్పరచుకొని వాటి దిశగా కృషి చేస్తున్నారు. దేశంలో అభివృద్ధి చెందాలి అంటే యువత రాజకీయాల వైపు రావాలని దాని ద్వారా దేశ అభివృద్ధి జరుగుతుందని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ నాగరాజు,డి సి పి ఓ రాంబాబు, డి. హెచ్. డబ్ల్యూ. ఆర్డినేటర్ భాస్కర్,డి.సి.పి. యు, నరేష్, సిబ్బంది వాణి,సుమ, సలోమి,కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.

## నిరంజన్ రెడ్డి గెలుపు కోసం విస్తృత ప్రచారం

### - మున్సిపల్ వైస్ చైర్మన్, భారసా జిల్లా అధికార ప్రతినిధి వాకిటి శ్రీధర్

**టీ మీడియా, నవంబర్ 22, వనపర్తి బ్యూరో :** వనపర్తి పట్టణంలో వనపర్తి ఎమ్మెల్యే అభ్యర్థి నిరంజన్ రెడ్డి గెలుపు కోసం మున్సిపల్ వైస్ చైర్మన్ విస్తృత ప్రచారం నిర్వహించారు. ఇంటింటికి తిరిగి మహిళలను కలిసి నిరంజన్ రెడ్డి చేసిన అభివృద్ధిని వివరించారు. ఈ సందర్భంగా జిల్లా బారసాధికారి ప్రతినిధి వాకిటి శ్రీధర్ మాట్లాడుతూ స్వాతంత్ర చరిత్రలో ఎన్నడూ జరగనీ అభివృద్ధి ఈ ఐదు సంవత్సరంలో నిరంజన్ రెడ్డి గారి ఆధ్వర్యంలో వనపర్తి తెలంగాణలోని ఒక తలమానికంగా అభివృద్ధి చెందిందని ఇందులో భాగంగా 30 సంవత్సరాలుగా ఎదురుచూస్తున్నటువంటి రోడ్డు విస్తరణ దశాబ్దాల కళా మెడికల్ కళాశాల ఇంజనీరింగ్ కళాశాల వ్యవసాయ రెసిడెన్షియల్ కళాశాల నర్సింగ్ కళాశాల తో పాటు ఫిషరీస్ సైన్స్ కళాశాల గురుకుల పాఠశాలలు అదేవిధంగా వైద్య రంగంలో 600 పడకల ఆసుపత్రి క్రిటికల్ కేర్ యూనిట్



మరియు మాత శిశు సంరక్షణ కేంద్రం కార్పొరేట్ స్థాయి హాస్పిటల్ తలదిన్నె విధంగా ఈరోజు ప్రభుత్వ ఆసుపత్రులు కొనసాగడానికి ప్రధాన భూమిక పోషించినటువంటి నిరంజన్ రెడ్డి కృషి ఎనలేనిదని వ్యవసాయ రంగాన్ని బలోపేతం చేస్తూ రైతుబంధు రైతు బీమా ఏర్పాటు చేసి తెలంగాణ రాష్ట్రాన్ని భారతదేశానికి అన్నపూర్ణగా నిలిపిన ఘనత రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి మన అభ్యర్థి నిరంజన్ రెడ్డికి దక్కిందని కొనియాడారు. ముఖ్యమంత్రి కేసీఆర్ దూరదృష్టితో అనేక సంక్షేమ పథకాలతో పాటు ప్రస్తుతం మేనిఫెస్టోలో చేర్చిన అంశాలు మధ్య పేద తరగతి కుటుంబాలకు చేయూతనిచ్చే విధంగా ఉన్నాయన్నారు . ఇందులో 400 రూపాయలకు సిలిండర్ మహిళలకు నెలకు 3000 రూపాయలు ఆరోగ్య భీమా కేసీఆర్ బీమా రైతు బంధు పెంపుదల అసర పెన్షన్స్ పెంపు దీంతో పాటు మత్సకారులకు గొర్ల కాపరులకు చేయూత ఇచ్చే అనేక కార్యక్రమాలు ఇప్పటికే చేపట్టారని తెలంగాణ రాష్ట్ర భవిష్యత్తును తెలంగాణ ప్రజలకు మేలు చేసే ఏకైక నాయకుడు కేసీఆర్ గారిని కాబట్టి మన భవిష్యత్తును వనపర్తి నియోజకవర్గ భవిష్యత్తును కాపాడుకోవాల్సిన అవసరం మనకు ఎంతైనా ఉందని ఇది కేవలం టిఆర్ఎస్ వల్లనే సాధ్యమవుతుందని ప్రజలందరూ కారు గుర్తుకు ఓటేయాలని అభ్యర్థించారు. సానుకూలంగా స్పందించిన మహిళలు నిరంజన్ రెడ్డి చేసిన అభివృద్ధికి మేము చేయితనందిస్తామని సంతోషం వెలిబుచ్చారు.

## వారసత్వ రాజకీయాల దుకాణం మూతబడాలి

### - యువమోర్చా జాతీయ అధ్యక్షులు

### - పార్లమెంటు సభ్యులు తేజస్వి సూర్య

**టీ మీడియా, నవంబర్22, వనపర్తి బ్యూరో :** వనపర్తి అసెంబ్లీ బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి అనుజ్ఞ రెడ్డికి మద్దతుగా బిజెపి వనపర్తి అసెంబ్లీ నియోజకవర్గ స్థాయి భారీ ద్విచక్ర వాహన ర్యాలీ, రోడ్ షో బుధవారం నిర్వహించడం జరిగింది.రోడ్ షో కార్నర్ మీటింగ్ కు ముఖ్య అతిథిగా హాజరైన యువమోర్చా జాతీయ అధ్యక్షులు ఎంపీ తేజస్వి సూర్య మాట్లాడుతూ డిగ్రీలు పీజీలు చేసిన నిరుద్యోగులను హమాలిగా పనిచేసుకోమన్న నిరంజన్ రెడ్డికి వనపర్తి ప్రజలు బుద్ధి చెప్పాలి.టిఆర్ఎస్ పార్టీకి రాజకీయం అంటే వ్యాపారం పార్టీ అంటే కుటుంబంగా మారిపోయింది. ఏ బి సి డి వర్గీకరణ చేస్తామన్న నరేంద్ర మోడీకి మద్దతుగా మాదిగ జాతి నిలబడాలి.రాజకీయ నేపథ్యం లేని ఉన్నత విద్యావంతుడు నిరంతర శ్రామికుడు అనుజ్ఞ రెడ్డికి



ఒక అవకాశం ఇవ్వండి. వనపర్తి ప్రజలు అనుజ్ఞ రెడ్డిని ఎమ్మెల్యే గెలిపిస్తే రైల్వే లైన్ మంజూరు చేయించే హామీ నాది. వనపర్తిలో డిగ్రీలు పీజీలు చేసిన నిరుద్యోగ యువతను మంత్రి నిరంజన్ రెడ్డి హమాలీ పని చేసుకోమని ఖరీఫ్ రబీ సీజన్లో ఆరు నెలలు ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో చేసే హమాలి కూడా ఉద్యోగమేనని అవహేళన చేస్తూ, రాష్ట్ర మంత్రిగా అవినీతి ఆక్రమణలతో వేలాది ఎకరాల భూములను పోగు చేస్తూ ఆగర్భ శ్రీమంతుడుగా మారుతున్నాడని తెలంగాణలో బిఆర్ఎస్ పార్టీ రాజకీయాలు అంటే వ్యాపారంగా పార్టీ అంటే కుటుంబంగా మార్చివేశారని కుటుంబ రాజకీయాలతో వ్యాపార సామ్రాజ్యాలను విస్తరిస్తూ రాష్ట్రాన్ని దివాలా తీస్తున్న కుటుంబ వారసత్వ రాజకీయాల దుకాణం బందు కావాలంటే కెసిఆర్ ను ఓడించాలని పిలుపునిచ్చారు. రాష్ట్రంలో మాదిగ ఉపకులాల ఏబిసిడి వర్గీకరణ సాధన కోసం ఎమ్మార్పీఎస్ సోదరులు దశాబ్దాలుగా చేస్తున్న పోరాటంలో వాస్తవాలను గ్రహించిన గౌరవ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ గారు తెలంగాణ రాష్ట్రంలో నూతనంగా ఏర్పడబోయే బిజెపి బీసీ ముఖ్యమంత్రి ఆధ్వర్యంలో ఏబిసిడి వర్గీకరణ చేస్తామని హామీ ఇచ్చారని ఈ వాస్తవాన్ని మాదిగ ఉపకులాల ప్రజలు గమనించి బిజెపి పార్టీకి మద్దతుగా నిలబడాలని పేర్కొన్నారు.వనపర్తి అసెంబ్లీ ఎమ్మెల్యేగా పోటీలో ఉన్న యువమోర్చా జిల్లా అధ్యక్షులు అనుజ్ఞా రెడ్డి, కేటీఆర్ లాగా వారసత్వ నేపథ్యం లేని సాధారణ కుటుంబం నుండి రాష్ట్రంలోనే ఏకైక యువమోర్చా అధ్యక్షులు ఎమ్మెల్యేగా పోటీలో ఉన్నారని వనపర్తి ప్రజలు ఆలోచించి ఎమ్మెల్యేగా ఆశీర్వదిస్తే కేంద్ర రైల్వే శాఖ మంత్రితో కొట్లాడి వనపర్తికి రైల్వే లైన్ తీసుకొచ్చే బాధ్యత నేను తీసుకుంటున్నాని ప్రజలకు హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సబి రెడ్డి వెంకట్ రెడ్డి, ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు కేశవులు మాదిగ, ఎమ్మెస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు కార్తీక్ మాదిగ, జనసేన జిల్లా అధ్యక్షులు ముకుంద నాయుడు, బిజెపి నాయకులు కేతూరి బుడ్డన్న, ఆర్ వెంకటేశ్వర్ రెడ్డి , శ్రీనివాస్ గౌడ్, ఏ సీతారాములు, వారణాసి కల్పన, సుమిత్రమ్మ, కుమారస్వామి, వేమారెడ్డి ,విష్ణువర్ధన్ రెడ్డి, చిత్తారి ప్రభాకర్, పెద్దిరాజు, శివారెడ్డి, పరశురాం, చెన్నయ్య ,మనివర్ధన్, బుచ్చిబాబు గౌడ్ , బాబురావు, రాఘవేంద్ర గౌడ్ ,ఎండి కరీం, తిరుపతి నాయక్, రాజశేఖర్ గౌడ్, సర్వేశ్వర్ రెడ్డి, కదిరే మధు, కొమ్ము సామేలు, బచ్చు రాము, దేవేందర్ , భగవంతు యాదవ్, ఆంజనేయులు, రమేష్ , అజయ్ గౌడ్, అరవింద్ రెడ్డి, నవీన్ రెడ్డి, తిరుమలేష్ ,సుగురు రాములు, రాయన్న, కృష్ణ గౌడ్ ,ఓం ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ రౌడీ రాజకీయల పై కాంగ్రెస్ నాయకులు నిరసన

**టీ మీడియా, నవంబర్ 22, ముత్తారం :** ముత్తారం మండ కేంద్రలో ఓడేడు గ్రామానికి చెందిన మంగళవారం ప్రచారం చేసి వస్తుండగా కారు అద్దాలు పగల కొట్టి బక్కరావు మీద దాడి చేసిన పుట్ట మధు అనుచరుడు. దాడిచేసిన దాని పై మండల కాంగ్రెస్ పార్టీ మాజీ జడ్పీటీసీ నాగినేని జగన్ మోహన్ రావు చొప్పరి సదనందం సర్పంచ్ తుటి రజిత రఫి ఆధ్వర్యంలో సంపూర్ణ బందు, రాస్తారోకో నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. మంథని నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి ప్రధాన అనుచరులు నిన్న మహా ముత్తారం మండలంలో ప్రచారం చేస్తున్నటువంటి బక్కరావు మీద సుమారు 30 మంది బిఆర్ఎస్ పార్టీకి చెందిన నాయకులు భౌతిక దాడులకు దిగి గాయపరిచారు. గాయపరిచిన దుండగులు తిరిగి వారినే గాయపరిచినట్టు నాటకం మొదలు పెట్టారు. తగిలిన గాయాలను, కత్తిపోట్లను చూపించకుండా కేవలం చొక్కా మీద ఉన్న



రక్తపు మరకలను మాత్రమే చూపిస్తున్నారు. అక్కడ జరిగిన నిజానిజాలు గ్రామ ప్రజలకి తెలుసు పోలీసు యంత్రంగం పూర్తి విచారణ జరిపి దాడికి పాల్పడిన దుండగులను తక్షణమే అరెస్టు చేసి తగిన శిక్ష విధించాలని డిమాండ్ చేశారు. ఓటమి భయంతో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి అయిన పుట్ట మధు తన అనుచరులతో సామాన్య ప్రజల మీద దాడికి గురిచేస్తూ భయభ్రాంతులకు గురి చేస్తున్నారు. గతంలో కూడా హైకోర్టు దంపతులలు నడి రోడ్డు మీద హత మార్చిన నిందితులు బిఆర్ఎస్ పార్టీకి చెందిన మండల అధ్యక్షులు మరియు అతని అల్లుడు అందులో సూత్రధారిగా ఉన్నారుశ్రీధర్ బాబు ప్రజల్లో వస్తున్న ఆదరణ జీర్ణించుకోలేక పుట్ట మధు తమ రౌడీ రాజకీయాన్ని మొదలుపెట్టాడు. ఒకసారి మంథని ప్రజానీకం అవకాశం ఇచ్చి ఎమ్మెల్యేగా గెలిపించినప్పటి నుంచి ఈ రోజు వరకూ మంథని ప్రాంతం లో రౌడీల రాజ్యం చలామని అవుతుంది రానున్న ఎన్నికల్లో ఇక్కడ మంథని లో అక్కడ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ఘనవిజయం సాధించి రామరాజ్యం కాబోతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ముత్తారం మండలం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని ఈ యొక్క బందు రాస్తారోకో కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## గ్రామాలలో ముందస్తు భద్రతాపరమైన చర్యలు తీసుకోవాలి

**టీ మీడియా, నవంబర్ 22, వనపర్తి బ్యూరో :** తెలంగాణ రాష్ట్ర డిజిపి.అంజనీ కుమార్ బుధవారం మధ్యాహ్నం పోలీసు కమిషనర్లకు, జిల్లాల ఎస్పీలకు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా నెల వారి నేర సమీక్ష సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా డిజిపి మాట్లాడుతూ నవంబర్ 30 వ తారీకు జరిగే ఎన్నికల సందర్భంగా పోలీస్ అధికారులు, సిబ్బంది గ్రామాల పరిధిలో ముందస్తు భద్రతాపరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. సమస్యాత్మక గ్రామాలను సందర్శించాలనీ సూచించారు. రౌడీలు, కెడిలు ,సస్పెక్ట్ ల పై నిఘా ఏర్పాటు చేయాలని తెలిపారు. శాంతి భద్రతల పరిరక్షణ కై పోలీస్ శాఖ చేసే కృషి ఆయా ప్రాంతాల అభివృద్ధికి కారణమవుతుందని డీజీపీ అన్నారు. రాష్ట్రంలో ప్రతి పోలీస్టేషన్లోని అధికారులు సిబ్బంది ప్రత్యేక శ్రద్ధతో పని చేయడం వలన నేరాల నిరోధన, నేర పరిశోధన,



న్యాయస్థానంలో శిక్షల ఖరారు చేయడం జరుగుతుందని తెలిపారు. హెచ్ ఆర్ ఎం ఎస్ వినియోగం, నేరాల వివరాలను ఆన్లైన్లో నమోదు, పెండింగ్ కేసులు మొదలగు విషయాల గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎస్పీ రక్షిత కే.మూర్తి మాట్లాడుతూ. రాబోయే శాసనసభ ఎలక్షన్ల సందర్భంగా జిల్లా పరిధిలో శాంతి భద్రతలు పరిరక్షించడానికి కృషి చేస్తున్నామని, పోలీసు అధికారులు, సిబ్బంది పోలింగ్ స్టేషన్లను, సమస్యత్మక గ్రామాలను సందర్శించి సమస్యలు తెలుసుకోనీ ప్రజలతో మమేకం అవుతూ సంబంధిత అధికారులతో కలిసి పనిచేయడం జరుగుతుందని ఎస్పీ తెలిపారు. గత ఎలక్షన్ల సమయంలో సమస్యలు సృష్టించే వారి పై జిల్లా పరిధిలో రౌడీలు, కేడీలు, సస్పెక్ట్ ల పై పూర్తి నిఘా ఏర్పాటు చేయడం జరుగుతుంది. అలాగే జిల్లాలో పెండింగ్ కేసులను కోర్టు అధికారుల సమన్వయంతో పెండింగ్ కేసులు పూర్తి చేయడానికి నిత్యం కృషి చేస్తున్నామని తెలిపారు. జిల్లాలో పోలీసు అధికారులకు, సిబ్బందికి మొదలగు విషయాలపై అవగాహన సదస్సు నిర్విస్తున్నట్లు ఎస్పీ తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ నందు వనపర్తి అడిషనల్ ఎస్పీ శ్రీ రామదాసు తేజావత్, డీఎస్పీ టి. ఆనంద రెడ్డి, వనపర్తి స్పెషల్ బ్రాంచ్ సిఐ శ్రీ మధుసూదన్, కొత్తకోట సిఐ శ్రీ శ్రీనివాస రెడ్డి,ఆత్మకూరు సిఐ శ్రీ రత్నం,షఎలక్షన్ ఎస్సై శ్రీ రామరాజు ,ఐటీ కోర్ హెడ్ కానిస్టేబుల్ గోవిందు సిబ్బంది పాల్గొన్నారు.



## రాష్ట్రంలో సంచలనం సృష్టిస్తున్న బర్రెలక్క

### - అఖిల పక్ష ఐక్యవేదిక జిల్లా అధ్యక్షుడు సతీష్ యాదవ్

**టీ మీడియా, నవంబర్ 22, వనపర్తి బ్యూరో :** తెలంగాణ రాష్ట్రంలో సంచలనం సృష్టిస్తున్న కొల్లాపూర్ నియోజక వర్గం నుండి నామినేషన్ వేసి నిరుద్యోగులు యువత తరపున పోరాడుతున్న బర్రెలక్క (శిరీష) కు మద్దతు తెలిపిన అఖిల పక్ష ఐక్యవేదిక జిల్లా అధ్యక్షుడు సతీష్ యాదవ్ .మంగళవారం తనపై జరిగిన దాడిని ఖండించడానికి వనపర్తి నుండి అఖిల పక్ష ఐక్య వేదిక అధ్యక్షుడు సతీష్ యాదవ్, టీజేఎస్ జిల్లా అధ్యక్షులు ఫాదర్ భాష, స్వేచ్ఛ జేఏసి కన్వీనర్ బుల్లి ఆడం రాజ్, పుట్టపాక బాలస్వామి, చుక్కయ్య శెట్టీ, తదితరులు వెళ్లి ఆమెకు సంఘీభావం ప్రకటించారు.ఈ సందర్భంగా ఐక్య వేదిక అధ్యక్షులు సతీష్ యాదవ్ మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రస్తుత పరిస్థితుల్లో డబ్బు లేనిది రాజకీయం చేయలేము అని పరిస్థితికి వచ్చింది. ఇప్పుడున్న పరిస్థితులను ఎదిరించడానికి ఎవరు ధైర్యం చేయని పరిస్థితుల్లో ఒక ఆడబిడ్డ ముందుకు వచ్చి బలవంతుల మధ్య నామినేషన్ వేసి ఒక ఛాలెంజ్ విసిరిందని. ఆమెకు వస్తున్న ఆదరణ చూసి కొందరు ఆమెను భయపెట్టాలని దాడి చేయాలని చూస్తున్నారని వారి ఆటలు ఇక సాగవని, రాష్ట్రం మొత్తం బర్రెలక్క వైపే ఉందని ఆమెను గెలిపించడానికి డబ్బు అక్కర్లేదని అభిమానం ఉంటే చాలని కనుక కొల్లాపూర్ ప్రజలు స్వచ్ఛందంగా ఓటు వేసి ఈ సమాజాన్ని మార్చే విధంగా తీర్పుని ఇవ్వాలని కోరుకుంటున్నాము.జై బర్రెలక్క విజిల్ గుర్తుకే ఓటేయండి తెలిపారు.



## అత్యాధునిక ఆటోమెటిక్ టెక్నాలజీతో మహీంద్రా ఓజా ట్రాక్టర్ లాంచింగ్

**టీ మీడియా, నవంబర్ 22, వనపర్తి బ్యూరో :** శ్రీ జయరామ ఆటోమోటివ్స్ ప్రైవేట్ లిమిటెడ్ మహింద్రా అండ్ మహీంద్రా కలయికతో అత్యాధునిక ఆటోమేటిక్ టెక్నాలజీతో 32,36, 40 హార్స్ పవర్ లో భాగంగా జేఏ 3140 40హెచ్పి అతి తక్కువ బరువు గల చిన్న ట్రాక్టర్ వనపర్తి ట్రాక్టర్ షోరూమ్ నందు కొత్తగా లాంచింగ్ చేయబడింది. ఈ యొక్క ట్రాక్టర్ నందు అన్ని పరికరాలు సెన్సార్ సహాయంతో అతి సునాయాసంగా నడుపుటకు తక్కువ సమయంలో ఎక్కువ ఏరియా కవర్ చేయుటకు ఇది చాలా బాగా ఉపయోగపడుతుంది అని కంపెనీ వారు తెలియజేయడం జరిగింది. వ్యవసాయ పరికరాలకు భూమి లోపల భాగంలో అనవసరమైన అవరోధాలు ఏర్పడినప్పుడు తనంతట తానుగా గుర్తించి ట్రాక్టర్ను ఇబ్బందుల్లో పడేయకుండా భూమిని కలియదునుతూ రైతుకు ఉపయోగకారిగా ఉంటుంది అని కంపెనీ వారు తెలియజేయడం జరిగింది. రైతులు అడిగిన ప్రశ్నలకు సందేహాలకు కంపెనీ వారు వివరణ ఇవ్వడం జరిగింది. ఆసక్తి కనబరిచిన రైతులకి, టెస్ట్ డ్రైవ్ చేసిన కస్టమర్లకి బహుమతి ప్రధానం చేయడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమంలో వనపర్తి జిల్లాలోని వివిధ గ్రామాలకు చెందిన రైతులు మహీంద్రా కంపెనీకి సంబంధించిన టెరిటరీ మేనేజర్ ఆసిఫ్, సర్వీస్ సిసిఎం మధు, శ్రీ జయ రామ ఆటోమోటివ్స్ ప్రైవేట్ లిమిటెడ్ సీఈఓ సరసయ్య, సర్వీస్ జిఎం రామకృష్ణ గారు వనపర్తి జిల్లా మేనేజర్ బి విష్ణువర్ధన్ రెడ్డి,జిల్లా బ్రాంచ్ మేనేజర్లు సేల్స్ టీం పాల్గొనడం జరిగింది.

## ఆటోను ఢీకొట్టిన లారీ

### -8మంది పిల్లలకు గాయాలు

**టీ మీడియా, నవంబర్ 22,విశాఖ :** స్కూల్ పిల్లలు వెళుతున్న ఆటోను లారీ ఢీకొట్టడంతో 8మంది పిల్లలకు గాయాలయ్యాయి. వీరిలో ఇద్దరి పరిస్థితి విషమంగా ఉంది. ఈ ఘటన బుధవారం ఉదయం 8 గంటల సమయంలో విశాఖలోని సంగం, శరత్ థియేటర్ సమీపంలో ట్రాఫిక్ సిగల్ వద్ద జరిగింది. బేతని స్కూలు పిల్లలతో వెళుతున్న ఆటోను, లారీ ఢీకొట్టడంతో ఆటో బోల్తా పడింది. అందులో ఉన్న బేతని స్కూల్ పిల్లలు ఎనిమిదిమంది గాయపడ్డారు. గాయాలైనవారిలో నలుగురు విద్యార్థులను 7హిల్స్ హాస్పిటల్ కు తరలించగా ఒకరిని రైల్వే హాస్పిటల్ కి తరలించారు.

## మహిళా క్రికెట్‌లో ట్రాన్స్‌జెండర్లపై ఐసిసి నిషేధం

**టీ మీడియా, నవంబర్ 22,అహ్మదాబాద్:** ఐసిసి సెక్సువల్ క్వాలిఫికేషన్ నిబంధనల్లో కీలక మార్పులు చేస్తూ కీలక ప్రకటన చేసింది. అంతర్జాతీయ క్రికెట్‌లోకి ట్రాన్స్ జెండర్లపై నిషేధం విధించింది. ఐసీసీ కొత్త నిబంధనల ప్రకారం.. మగ నుంచి ఆడగా మారిన యుక్త వయస్సు వచ్చిన ఏ ఆటగాడు అయిన మహిళల అంతర్జాతీయ క్రికెట్‌లో పాల్గొనడానికి అనుమతించమని స్పష్టం చేసింది. మంగళవారం ఐసీసీ బోర్డు ఆమోదించిన కొత్త నిబంధనల ప్రకారం.. మగ నుంచి ఆడగా మారిన ఏ ఆటగాడిని మహిళల అంతర్జాతీయ క్రికెట్‌లో పాల్గొనడానికి అనుమతించబడరని ప్రకటించింది.మహిళల క్రికెట్ న్యాయబద్ధతను కాపాడేందుకు, ప్లేయర్ల భద్రత కోసం ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఐసీసీ చెప్పింది. ”9 నెలల పాటు విస్తత సంప్రదింపులు జరిపిన తర్వాత ఐసీసీ ఈ లింగ అర్హత నియమావళిని ఆమోదించింది” అని తెలిపింది.

